
www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
18-06-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 162
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## కామారెడ్డి గురుకుల టెండర్లలో గోల్‌మాల్!

**లీస్ట్ కొటేషన్‌ను కాదని అనునాయులకు కట్టబెట్టిన అధికారులు**

- సాక్షాత్తు జిల్లాస్థాయి అధికారి సమక్షంలోనే నిబంధనల ఉల్లంఘన
- శానిటైజేషన్ టెండర్లలో రూల్స్ తుంగలో తొక్కిన వైనం
- తక్కువకు కోట్ చేసినా దక్కని టెండర్
- నోటిఫికేషన్‌లో లేని 'సీనియారిటీ' సాకుతో హయ్యర్ టెండర్‌కు కేటాయింపు
- వివరణ కోరినా స్పందించని జీసీ
- జేసీ విచారణ జరపాలని డిమాండ్

3








# సంగారెడ్డి నవోదయకు 'ఈగో'ల శాపం!

## ఎంపీ వర్సెస్ మంత్రి మొండిపట్టు

- ప్రజాప్రతినిధుల పంతాలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- అనుమతులు వచ్చినా నిలిచిన నవోదయ స్కూల్
- పటాన్‌చెరువులోనే పెట్టాలని ఎంపీ పట్టు
- అందోల్‌లోనే నిర్మించాలంటున్న మంత్రి
- అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్న జిల్లా అధికారులు
- ఇప్పటికీ పూర్తికాని భూమి కేటాయింపు ప్రక్రియ
- రాష్ట్రంలో దాదాపుగా మిగతా పాఠశాలలు ప్రారంభం
- సంగారెడ్డిలోనే భూమి కేటాయింపునకు మోకాలడ్డు
- ఏటా డెబ్బై మంది విద్యార్థులకు అన్యాయం
- వెంటనే చొరవ చూపాలని తల్లిదండ్రుల డిమాండ్

2

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థ బలోపేతం కోసం ఎన్నో సంస్కరణలు వస్తున్నా, సంగారెడ్డి జిల్లాలో మాత్రం బాధ్యత గల ప్రజాప్రతినిధుల అహంకారం పేద విద్యార్థుల పాలిట శాపంగా మారింది. తమను నమ్మి ఓట్లేసిన ప్రజల పిల్లలకు దక్కాల్సిన కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యావకాశాన్ని కొందరు నేతలు తమ వ్యక్తిగత పంతాల కోసం బలిపీఠం ఎక్కిస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయగా, అందులో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించారు. అయితే, జిల్లాకు చెందిన ఒక ఎంపీ, రాష్ట్ర మంత్రి మధ్య నియోజకవర్గాల స్థల వివాదం, వ్యక్తిగత ప్రతిష్టల పోరాటం కారణంగా ఇప్పటివరకు ఈ స్కూల్‌కు సంబంధించిన ల్యాండ్ అలాట్‌మెంట్ ప్రక్రియ పూర్తి కాలేదు. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులే బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుండటంపై జిల్లావ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. (ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):






# గొల్లపల్లికి అసలు సెక్రటరీ ఎవరు?

## నెల రోజుల వ్యవధిలోనే నలుగురు పంచాయతీ కార్యదర్శుల మార్పు


- పరిపాలనలో తీవ్ర గందరగోళం, అయోమయం
- వారానికో కొత్త సెక్రటరీ రావడంతో నిలిచిన గ్రామాభివృద్ధి
- పన్నుల వసూళ్లు, ధ్రువపత్రాల జారీ లేక సామాన్య ప్రజల అవస్థలు
- మునిదేవునిపల్లి, గుంతపల్లి, అలియాబాద్ కార్యదర్శులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు
- ఉన్నతాధికారుల మధ్య కొరవడిన సమన్వయం
- తెరవెనుక సాగుతున్న పైరవీలు

5

# మేం ఖాతరు చేయం!?

## అధికారులు ఆదేశించినా డోంట్ కేర్

**★సిరి★ కథనాలకు స్పందించిన అధికారులు**



4

సిరి ఎఫెక్ట్

- నోటీసులు ఇచ్చినా యథేచ్ఛగా ఆర్ఎంసి ప్లాంట్ల నిర్వహణ
- పవర్ కట్ సూచనలు వచ్చినా కొనసాగుతున్న కార్యకలాపాలు
- కమర్షియల్ ప్లాంట్ల సీజ్‌కు పీసీబీ చర్యలు
- కలెక్టర్‌కు నివేదిక సమర్పణ
- క్యాప్టివ్ ప్లాంట్లపైనా ప్రత్యేక నిఘా
- సిఎఫ్ఈ, సిఎఫ్ఓ లేని వాటిపైనా కొరడా

పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని పలు కమర్షియల్ ఆర్ఎంసి (రెడీ మిక్స్ కాంక్రీట్) ప్లాంట్లు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అధికారులు చెప్పినంత మాత్రాన మా పనులు ఆగవు అంటూ యథేచ్ఛగా..ఇష్టారీతిగా..నిబంధనలకు వ్యతిరేకంగా తమ ప్లాంట్లను మూడు పువ్వులు..ఆరు కాయలుగా నడిపిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు నిర్వహించిన తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ శాఖకు కూడా సమాచారం అందించారు. అయినప్పటికీ సంబంధిత ప్లాంట్లు యథావిధిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. దీంతో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కమర్షియల్ ఆర్ఎంసి ప్లాంట్లపై సీజ్ చర్యలు చేపట్టేందుకు పీసీబీ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉల్లంఘనలకు సంబంధించిన పూర్తి ఆధారాలను కలెక్టర్‌కు అందజేసి చర్యలకు అనుమతి కోరారు.

రామచంద్రపురం, (సిరి న్యూస్):






# సంగారెడ్డి నవోదయకు 'ఈగో'ల శాపం!

## ఎంపీ వర్సెస్ మంత్రి మొండిపట్టు

- ప్రజాప్రతినిధుల పంతాలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- అనుమతులు వచ్చినా నిలిచిన నవోదయ స్కూల్
- పటాన్‌చెరువులోనే పెట్టాలని ఎంపీ పట్టు
- అందోల్‌లోనే నిర్మించాలంటున్న మంత్రి
- అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్న జిల్లా అధికారులు
- ఇప్పటికీ పూర్తికాని భూమి కేటాయింపు ప్రక్రియ
- రాష్ట్రంలో దాదాపుగా మిగతా పాఠశాలలు ప్రారంభం
- సంగారెడ్డిలోనే భూమి కేటాయింపునకు మోకాలడ్డు
- ఏటా డెబ్బై మంది విద్యార్థులకు అన్యాయం
- వెంటనే చొరవ చూపాలని తల్లిదండ్రుల డిమాండ్

**(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్) :తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థ బలోపేతం కోసం ఎన్నో సంస్కరణలు వస్తున్నా, సంగారెడ్డి జిల్లాలో మాత్రం బాధ్యత గల ప్రజాప్రతినిధుల అహంకారం పేద విద్యార్థుల పాలిట శాపంగా మారింది. తమను నమ్మి ఓట్లేసిన ప్రజల పిల్లలకు దక్కాల్సిన కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యావకాశాన్ని కొందరు నేతలు తమ వ్యక్తిగత పంతాల కోసం బలిపీఠం ఎక్కిస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయగా, అందులో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించారు. అయితే, జిల్లాకు చెందిన ఒక ఎంపీ, రాష్ట్ర మంత్రి మధ్య నియోజకవర్గాల స్థల వివాదం, వ్యక్తిగత ప్రతిష్టల పోరాటం కారణంగా ఇప్పటివరకు ఈ స్కూల్‌కు సంబంధించిన ల్యాండ్ అలాట్‌మెంట్ ప్రక్రియ పూర్తి కాలేదు. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులే బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుండటంపై జిల్లావ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.**

### ఎంపీ వర్సెస్ మంత్రి

సాధారణంగా ఏ జిల్లాకైనా ఉచిత వసతులతో కూడిన నవోదయ స్కూల్ మంజూరైతే, తమ నియోజకవర్గానికి తెచ్చుకోవాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు తాపత్రయపడతారు. కానీ సంగారెడ్డిలో మాత్రం వచ్చిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా రాజకీయ రంగు పులిమారు. జిల్లాకు చెందిన ఎంపీ 'మా కేంద్ర ప్రభుత్వం ఈ స్కూల్ ఇచ్చింది, కాబట్టి నేను చెప్పిన పటాన్‌చెరువు నియోజకవర్గంలోనే దీనిని పెట్టాలి' అని పట్టుబడుతున్నారు. దీనికి కౌంటర్‌గా రాష్ట్ర మంత్రి 'నేను జిల్లా మంత్రిని.. నా ఇలాకా అయిన ఆందోల్ నియోజకవర్గంలోనే దీనిని పెట్టాలి.. అయినా స్కూల్‌కు ల్యాండ్ ఇచ్చేది మా రాష్ట్ర ప్రభుత్వమే కదా!' అంటూ మొండిపట్టు వీడటం లేదు. ఈ ఇద్దరు పెద్దల మధ్య నడుస్తున్న ఈగో వార్‌తో నవోదయ పాఠశాల ఏర్పాటు ఫైళ్లలోనే మగ్గిపోతోంది.


### అడకత్తెరలో అధికారులు..

ఈ ఇద్దరు ప్రజాప్రతినిధుల పంతాల నడుమ జిల్లా అధికారులు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. ఫైల్‌ను ఎటు కదపలేక, ఏ ప్రజాప్రతినిధి వైపు మొగ్గు చూపితే ఎవరి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందోనని భయంతో ఫైల్‌ను జేసీ కార్యాలయంలోనే పెండింగ్‌లో పెట్టారు. ఈ విషయమై 'సిరి న్యూస్' సంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారిణి రోహితను వివరణ కోరగా.. నేను ఇక్కడికి కొత్తగా బదిలీపై వచ్చాను, ఈ నవోదయ స్కూల్ వివాదంపై నాకు పూర్తి వివరాలు తెలియవు, ఆఫీసులో అడిగి తెలుసుకోండి.. అంటూ సమాధానాన్ని దాటవేశారు. కాగా నవోదయ ఫైల్ ఇన్‌ఛార్జ్ సురేఖ మాట్లాడుతూ.. ఇప్పటివరకు స్కూల్‌కు ల్యాండ్ అలాట్‌మెంట్ జరగలేదు, ప్రస్తుతం ఆ ఫైల్ జేసీ గారి దగ్గరే పెండింగ్‌లో ఉంది అని స్పష్టం చేశారు.

### మిగతావన్నీ దాదాపుగా షురూ..

చిత్రమేమిటంటే, రెండేళ్ల క్రితం సంగారెడ్డితో పాటు రాష్ట్రంలో అనుమతులు పొందిన మిగతా ఆరు నవోదయ పాఠశాలలు దాదాపుగా ప్రారంభమయ్యాయి. కేవలం సంగారెడ్డి జిల్లాలో మాత్రమే ప్రజాప్రతినిధుల అహంకారం వల్ల ఇప్పటివరకు సెంటు భూమి కూడా కేటాయించలేదు. సకాలంలో ల్యాండ్ అలాట్‌మెంట్ చేసి ఉండి ఉంటే.. ఈ పాటికి ఏటా 60 నుండి 70 మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసించేవారు. కార్పొరేట్ స్థాయి ఉచిత స్కూలుకు ప్రజాప్రతినిధులే మోకాళ్ల అడ్డుపడుతుండటంపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇద్దరు ప్రజాప్రతినిధులు తమ ఈగోలను పక్కనబెట్టి, వెంటనే చొరవ తీసుకుని ల్యాండ్ కేటాయించి స్కూలు ప్రారంభించేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



- శుద్ధి చేయని చెరువుపై సుందరీకరణ ఎందుకని గ్రామస్తుల ప్రశ్న
- కాలుష్య చెరువుకు రంగులు కాదు ముందుగా ప్రాణం పోయాలి
- రసాయన వ్యర్థాలతో రైతాంగానికి పెరుగుతున్న కష్టాలు
- నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని పోరాట కమిటీ డిమాండ్
- మూగజీవాల ప్రాణాలు తీస్తున్న కలుషిత నీరు
- నల్లకుంట చెరువు శుద్ధి తర్వాతే సుందరీకరణ చేపట్టాలి
- గ్రామస్తుల ఆందోళన

# రైతుల కన్నీళ్లు తుడిచాకే నల్లకుంట చెరువు సుందరీకరణ

**గుమ్మడిదల, జూన్ 17 (సిరి న్యూస్):** కాలుష్య బారిన పడిన నల్లకుంట చెరువును పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన తర్వాతే సుందరీకరణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు గ్రామానికి చెందిన కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు చెరువు సుందరీకరణ పనుల ప్రారంభ కార్యక్రమాన్ని అడ్డుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెరువు కాలుష్య సమస్యను పరిష్కరించకుండా కేవలం సుందరీకరణ పనులు చేపట్టడం వల్ల అసలు సమస్యకు పరిష్కారం లభించదని పేర్కొన్నారు. ముందుగా చెరువులో పేరుకుపోయిన కాలుష్యాన్ని పూర్తిగా తొలగించి, చెరువును పునరుద్ధరించిన అనంతరం మాత్రమే సుందరీకరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో చెరువు ఎగువ ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల నుంచి విడుదలయ్యే రసాయన వ్యర్థ జలాలు నల్లకుంట చెరువులోకి చేరడం వల్ల చెరువు తీవ్ర కాలుష్యానికి గురైందని ఆరోపించారు. ఈ కాలుష్య నీటిని సాగునీటిగా వినియోగిస్తున్న రైతుల పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, వ్యవసాయం చేయడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య ప్రభావంతో పంటల దిగుబడులు తగ్గిపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెరువులోని కలుషిత నీటిని తాగిన పశువులు, ఇతర మూగజీవులు మృత్యువాత పడిన





ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. దీంతో గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. చెరువులో పేరుకుపోయిన కాలుష్య జలాలను పూర్తిగా తొలగించి, భవిష్యత్తులో పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు చెరువులోకి చేరకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేసింది. కాలుష్య ప్రభావంతో నష్టపోయిన రైతు కుటుంబాలకు తగిన పరిహారం అందించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

### చెరువు సుందరీకరణకు వ్యతిరేకం కాదు సమస్య పరిష్కారం ముఖ్యం

తాము చెరువు సుందరీకరణకు వ్యతిరేకం కాదని, అయితే ప్రజలకు ఉపయోగపడే విధంగా ముందుగా చెరువును పూర్తిస్థాయిలో శుద్ధి చేసి, నీటి నాణ్యతను పునరుద్ధరించిన తర్వాత ఆధునికీకరణ, సుందరీకరణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. చెరువు పునరుద్ధరణకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ ప్రజల ఆరోగ్యం, రైతుల జీవనోపాధి పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువును కాలుష్య రహితంగా మార్చి, గ్రామస్తులందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తే సుందరీకరణ పనులకు గ్రామ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు వెల్లడించారు. ప్రస్తుతం నల్లకుంట చెరువు సమస్యపై ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..

**రామాయంపేట, జూన్ 17( సిరి న్యూస్)** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను రామాయంపేట, మెదక్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. మెదక్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హోండా యాక్టివా వాహనంపై గంజాయిని తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు, బుధవారం అక్కన్నపేట రైల్వే గేట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో మెదక్ ప్రాంతానికి చెందిన కేంద్రె నిఖిల్, చింతకుంట ప్రేమ్‌కుమార్‌లు హోండా యాక్టివా పై గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి గంజాయితో పాటు వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో రామాయంపేట ఇన్‌స్పెక్టర్ టి నరేందర్, మెదక్ డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, రామాయంపేట ఎస్ఐ ఎస్ హరీష్, డీటీఎఫ్ ఎస్ఐ బాలయ్యతో పాటు ట్రైనీ ఎస్ఐ ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి గురుకుల టెండర్లలో గోల్‌మాల్!

### లీస్ట్ కొటేషన్‌ను కాదని అనునాయులకు కట్టబెట్టిన అధికారులు

- సాక్షాత్తు జిల్లాస్థాయి అధికారి సమక్షంలోనే నిబంధనల ఉల్లంఘన
- శానిటైజేషన్ టెండర్లలో రూల్స్ తుంగలో తొక్కిన వైనం
- తక్కువకు కోట్ చేసినా దక్కని టెండర్
- నోటిఫికేషన్‌లో లేని 'సీనియారిటీ' సాకుతో హయ్యర్ టెండర్‌కు కేటాయింపు
- వివరణ కోరినా స్పందించని జీసీ
- జేసీ విచారణ జరపాలని డిమాండ్

(కామారెడ్డి - సిరి న్యూస్): కామారెడ్డి జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యాలయాలకు సేవలు, సామాగ్రి కొనుగోలు టెండర్ల కేటాయింపులో భారీ గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తు ఓ జిల్లా స్థాయి అధికారి చక్రం తిప్పి, నిబంధనలకు విరుద్ధంగా లీస్ట్ టెండర్‌ను పక్కనబెట్టి, అధిక ధర కోట్ చేసిన తమ అనునాయులకు పనులను అప్పనంగా కట్టబెట్టడం వివాదాస్పదంగా మారింది. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా పరిధిలోని లింగంపేట, కామారెడ్డి మండలాల్లోని గురుకుల పాఠశాలల్లో శానిటైజేషన్ సేవల కోసం ఈ ఏడాది ఏప్రిల్ 4, 2026 నాడు అదనపు కలెక్టర్ పేరిట టెండర్ నోటిఫికేషన్ విడుదలయింది. ఈ పనుల కోసం నలుగురు కాంట్రాక్టర్లు తమ కొటేషన్లను దాఖలు చేశారు. ఇందులో ముగ్గురు వరుసగా రూ. 38వేలు, రూ. 37వేలు, రూ. 35వేలు కోట్ చేయగా.. ఏ. రేణుక అనే మహిళా కాంట్రాక్టర్ అత్యంత తక్కువగా రూ. 32,500 కోట్ చేసి ఎల్-1 గా నిలిచారు. నిబంధనల ప్రకారం అత్యంత తక్కువ ధరకు సేవలు అందించే వారికే టెండర్ దక్కాలి. కానీ ఇక్కడ సీనియారిటీ లేదనే సాకుతో ఆమె టెండర్‌ను తిరస్కరించి, ఎక్కువ మొత్తం కోట్ చేసిన వారికి కేటాయించారు. అయితే, అధికారిక పేపర్ నోటిఫికేషన్‌లో ఎక్కడా కూడా సీనియారిటీ కావాలనే నిబంధనను పొందుపరచకపోవడం గమనార్హం.





### స్పందించని అధికారులు.. విచారణకు డిమాండ్

రూల్స్ పాటించాల్సిన అధికారులే తమకు నచ్చిన వారికి పనులు ఇచ్చుకోవడానికి కొత్త సాకులు వెతకడంపై స్థానికంగా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ టెండర్ కేటాయింపు అక్రమాలపై సిరి న్యూస్ ప్రతినిధి వివరణ కోరడానికి గురుకుల కోఆర్డినేటర్ ని సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. చివరకు వాట్సాప్ ద్వారా వివరణ కోరినప్పటికీ ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడం గమనార్హం. ఈ వ్యవహారంపై జాయింట్ కలెక్టర్ తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం లీస్ట్ కొటేషన్ వేసిన వారికే టెండర్ దక్కేలా న్యాయం చేయాలని బాధితులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



- నోటీసులు ఇచ్చినా యథేచ్ఛగా ఆర్ఎంసి ప్లాంట్ల నిర్వహణ
- పవర్ కట్ సూచనలు వచ్చినా కొనసాగుతున్న కార్యకలాపాలు
- కమర్షియల్ ప్లాంట్ల సీజ్‌కు పీసీబీ చర్యలు
- కలెక్టర్‌కు నివేదిక సమర్పణ
- క్యాప్టివ్ ప్లాంట్లపైనా ప్రత్యేక నిఘా
- సిఎఫ్ఈ, సిఎఫ్ఓ లేని వాటిపైనా కొరడా

★సిరి★ కథనాలకు స్పందించిన అధికారులు




# మేం ఖాతరు చేయం!?

## అధికారులు ఆదేశించినా డోంట్ కేర్

**రామచంద్రపురం, జూన్ 17 (సిరి న్యూస్):** పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని పలు కమర్షియల్ ఆర్ఎంసి (రెడీ మిక్స్ కాంక్రీట్) ప్లాంట్లు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అధికారులు చెప్పినంత మాత్రాన మా పనులు ఆగవు అంటూ యథేచ్ఛగా..ఇష్టారీతిగా.. నిబంధనలకు వ్యతిరేకంగా తమ ప్లాంట్లను మూడు పువ్వులు..ఆరు కాయలుగా నడిపిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు నిర్వహించిన తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ శాఖకు కూడా సమాచారం అందించారు. అయినప్పటికీ సంబంధిత ప్లాంట్లు యథావిధిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. దీంతో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కమర్షియల్ ఆర్ఎంసి ప్లాంట్లపై సీజ్ చర్యలు చేపట్టేందుకు పీసీబీ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉల్లంఘనలకు సంబంధించిన పూర్తి ఆధారాలను కలెక్టర్‌కు అందజేసి చర్యలకు అనుమతి కోరారు.

### కమర్షియల్ ప్లాంట్ల సీజ్‌కు పీసీబీ చర్యలు..

ఆర్ఎంసి ప్లాంట్ల వ్యవహారంపై *సిరి* వివరణ కోరగా, పీసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయలక్ష్మి స్పందించారు. కొన్ని కమర్షియల్ ఆర్ఎంసి ప్లాంట్లు అవసరమైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. వాటిపై చర్యలు తీసుకునేందుకు అవసరమైన అన్ని ఆధారాలతో జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించామని, కలెక్టర్ ఆదేశాలు అందిన వెంటనే సంబంధిత ప్లాంట్లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

### క్యాప్టివ్ ప్లాంట్లపైనా ప్రత్యేక నిఘా..

కమర్షియల్ ప్లాంట్లతో పాటు పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని క్యాప్టివ్ ఆర్ఎంసి ప్లాంట్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు విజయలక్ష్మి తెలిపారు. ఆయా ప్లాంట్లకు సిఎఫ్ఈ (స్థాపన అనుమతి), సిఎఫ్ఓ (నిర్వహణ అనుమతి) ఉన్నాయా లేదా అనే అంశంపై సమగ్ర తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలితే అలాంటి ప్లాంట్లపై కూడా సీజ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిబంధనలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు కొనసాగుతాయని విజయలక్ష్మి వెల్లడించారు. అక్రమ ఆర్ఎంసి ప్లాంట్ల వ్యవహారంపై సిరి ప్రచురించిన వరుస కథనాల నేపథ్యంలో అధికారులు స్పందించి చర్యలను వేగవంతం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.












## చెత్తకు చెక్ పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం

**మెదక్ జూన్ 17 సిరి న్యూస్** గ్రామాలను పరిశుభ్రంగా ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2026పై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పిలుపునిచ్చారు. ఏప్రిల్ 1, 2026 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఈ నూతన నిబంధనలను మెదక్ జిల్లా లోని అన్ని గ్రామపంచాయతీల్లో కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని 492 గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించడం తప్పనిసరి అని తెలిపారు. చెత్తను వేరు చేయకుండా ఇస్తే స్వీకరించబోమని, రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొత్త నిబంధనల ప్రకారం తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, పారిశుధ్య వ్యర్థాలు, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా చెత్తను వర్గీకరించాల్సి ఉంటుందని వివరించారు. కూరగాయల తొక్కలు, ఆహార అవశేషాలు, పూలు, ఆకులు వంటి జీవ వ్యర్థాలను తడి చెత్తగా, పేపర్, ప్లాస్టిక్, గాజు, లోహాలు వంటి వాటిని పొడి చెత్తగా వేరు చేయాలని తెలిపారు. డైపర్లు, శానిటరీ న్యాప్కిన్లు, మాస్కులు వంటి వాటిని పారిశుధ్య వ్యర్థాలుగా, వాడిన ఇంజెక్షన్లు, బ్యాటరీలు, మొబైల్ చార్జర్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా గుర్తించి వేరు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలు చెత్త సేకరణ కోసం వినియోగించే ట్రాక్టర్లలో నాలుగు రకాల చెత్తను విడివిడిగా సేకరించేందుకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సేకరించిన తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని, పొడి చెత్తను రీసైక్లింగ్ సంస్థలకు పంపించాలని తెలిపారు. పారిశుధ్య వ్యర్థాలను ఇన్సినరేటర్లలో నిర్వీర్యం చేయడంతో పాటు ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలను అధీకృత రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాలని పేర్కొన్నారు. సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుండాలని సూచించారు. వ్యర్థాలను భూమిలో పూడ్చివేసే విధానాన్ని తగ్గించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడమే ఈ నూతన నిబంధనల ప్రధాన ఉద్దేశమన్నారు. మెదక్ జిల్లాలో ఇప్పటికే 11 బల్క్ వేస్ట్ జనరేటర్ సంస్థలు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య కోరారు.







# ఎర్ర చెరువు.. మినీ ట్యాంక్‌బండ్ కల ఎప్పుడో?

- హామీల వరదే తప్ప.. అభివృద్ధి అడుగులు ఎక్కడ?
- బతుకమ్మ వేళ మహిళల కష్టాలు వర్ణనాతీతం
- వేల ఎకరాలకు జీవనాధారమైన చెరువుకు మరమ్మతులు శూన్యం
- మున్సిపాలిటీగా మారినా ఎర్ర చెరువు అభివృద్ధికి నోచని నిధులు

**గుమ్మడిదల, జూన్ 17 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న ఎర్ర చెరువు గ్రామ ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్న అతి పెద్ద చెరువుగా గుర్తింపు పొందింది. ఒకప్పుడు గ్రామానికి జీవనాడిగా నిలిచిన ఈ చెరువు నేడు నిర్లక్ష్యానికి గురవుతూ ప్రజల ఆవేదనకు కారణమవుతోంది. ప్రతి ఎన్నికల సమయంలో ఈ చెరువును సుందరీకరించి మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తామని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు చెరువులోని నీటి మట్టంలా తగ్గిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నో ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించే ఈ చెరువు, గ్రామ ప్రజలకు ఉదయం, సాయంత్రం నడకకు అనువైన ప్రదేశంగా కూడా ఉపయోగపడుతోంది. అంతేకాకుండా గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు తమ ఇళ్ల నుంచి తీసుకొచ్చిన బతుకమ్మలను గౌరమ్మ రూపంలో ఈ చెరువులోనే నిమజ్జనం చేస్తుంటారు.

### బతుకమ్మ సంబరాల్లో మహిళలకు తప్పని ఇబ్బందులు

బతుకమ్మ పండుగ సందర్భంగా ఎర్ర చెరువు వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలివస్తారు. అయితే చెరువు కట్టపై సరైన మెట్లు, భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళల సౌకర్యార్థం చెరువు కట్టపై మెట్లు నిర్మించి, ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని నాయకులు ప్రతి ఏడాది హామీలు ఇస్తున్నప్పటికీ, పండుగ ముగిసిన వెంటనే ఆ హామీలు మరుగున పడిపోతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చెరువు కట్ట ఎత్తు పెరిగినా.. సమస్యలకు పరిష్కారం లేదా?

గతంలో చెరువు కట్టను ఎత్తుగా మార్చినప్పటికీ, దిగువ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ భూములకు సరైన ప్రయోజనం కలగలేదని రైతులు పేర్కొంటున్నారు. శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టకుండా తాత్కాలిక చర్యలకే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు. చెరువు అభివృద్ధి పేరుతో ఎన్నో ప్రకటనలు వచ్చినా, పనులు మాత్రం ముందుకు సాగడం లేదని గ్రామస్థులు అంటున్నారు. పారిశ్రామిక వాడలో ప్రజా అవసరాలకు ప్రాధాన్యం లేదా గుమ్మడిదల పారిశ్రామిక వాడలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ, ప్రజలకు ఉపయోగపడే శాశ్వత అభివృద్ధి పనులపై పెద్దగా దృష్టి సారించడంలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతోంది. వ్యక్తిగత ప్రయోజనాలు, ఆర్థిక లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారే తప్ప, పదిమందికి మేలు చేసే కార్యక్రమాలపై చొరవ చూపడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

### మున్సిపాలిటీగా మారినా మారని పరిస్థితి

గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారి ఏడాదికి పైగా గడిచినా, ఎర్ర చెరువు మరమ్మతులు, అభివృద్ధి పనుల కోసం ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదని స్థానికులు చెబుతున్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టి నెలలు గడుస్తున్నా చెరువు పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదని పేర్కొంటున్నారు. గత పాలక వర్గాల మాదిరిగానే ప్రస్తుత పాలకవర్గం కూడా ఎర్ర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తామనే హామీని కేవలం మాటలకే పరిమితం చేస్తుందా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. గ్రామ సంస్కృతికి నిలువెత్తు సాక్ష్యంగా, రైతులకు జీవనాధారంగా, మహిళల బతుకమ్మ సంబరాలకు వేదికగా, ప్రజల నిత్యజీవితంలో భాగమైన ఎర్ర చెరువు అభివృద్ధి ఎప్పుడన్నది గుమ్మడిదల ప్రజల ప్రశ్నగా మారింది. మినీ ట్యాంక్‌బండ్ కల నిజమవుతుందా గత హామీల మాదిరిగానే మరో ఎన్నికల నినాదంగా మిగిలిపోతుందా? అనే చర్చ ప్రజల్లో జోరుగా సాగుతోంది. ఇప్పటికైనా పాలకులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎర్ర చెరువు సుందరీకరణకు చర్యలు చేపట్టి, గుమ్మడిదల ప్రజల ఎన్నాళ్లనో ఉన్న ఆకాంక్షను నెరవేర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గొల్లపల్లికి అసలు సెక్రటరీ ఎవరు?

## నెల రోజుల వ్యవధిలోనే నలుగురు పంచాయతీ కార్యదర్శుల మార్పు

- పరిపాలనలో తీవ్ర గందరగోళం, అయోమయం
- వారానికో కొత్త సెక్రటరీ రావడంతో నిలిచిన గ్రామాభివృద్ధి
- పన్నుల వసూళ్లు, ధ్రువపత్రాల జారీ లేక సామాన్య ప్రజల అవస్థలు
- మునిదేవునిపల్లి, గుంతపల్లి, అలియాబాద్ కార్యదర్శులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు
- ఉన్నతాధికారుల మధ్య కొరవడిన సమన్వయం
- తెరవెనుక సాగుతున్న పైరవీలు

**కొండాపూర్, జూన్ 17(సిరి న్యూస్): కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో కార్యదర్శుల బదిలీల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఏకంగా నలుగురు పంచాయతీ కార్యదర్శులు మారడం పట్ల సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనాలోచిత మార్పుల వల్ల పంచాయతీ పరిపాలన పూర్తిగా గందరగోళంలో పడిపోయిందని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**




### స్తంభించిన పంచాయతీ సేవలు..

ప్రతి వారం ఒక కొత్త కార్యదర్శి బాధ్యతలు స్వీకరిస్తుండటంతో స్థానికంగా ఎలాంటి పనులు ముందుకు సాగడం లేదు. నిత్యం ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలకు పన్నుల వసూళ్లు, జనన, మరణ ధ్రువపత్రాల జారీ వంటి అత్యవసర సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల మధ్య కనీస సమన్వయం లోపించడంతో ఎన్నో ముఖ్యమైన గ్రామాభివృద్ధి ఫైళ్లు పెండింగ్‌లోనే ఉండిపోయాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

### అవకతవకలు కప్పిపుచ్చేందుకే పైరవీల బదిలీలు?

గొల్లపల్లి పంచాయతీలో గతంలో జరిగిన కొన్ని ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగం గురించిన ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకే ఈ తరచూ బదిలీల డ్రామా ఆడుతున్నారనే సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి. మొదట ఇక్కడ పనిచేసే కార్యదర్శి డిప్యుటేషన్‌పై వెళ్లగా.. ఆ తర్వాత మునిదేవునిపల్లి, గుంతపల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన ముగ్గురు కార్యదర్శులకు ఒకరి తర్వాత ఒకరికి ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు అప్పగించారు. విచిత్రమేమిటంటే, చివరగా మళ్లీ అదే డిప్యుటేషన్‌పై వెళ్లిన పాత కార్యదర్శికే బాధ్యతలు అప్పగించడం వెనుక పెద్ద ఎత్తున పొలిటికల్ పైరవీలు జరిగాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

### జిల్లా అధికారుల విచారణకు డిమాండ్..

తరచూ జరుగుతున్న బదిలీల వెనుక ఉన్న అసలు రహస్యాలను వెల్లడించాలని, ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గొల్లపల్లికి ఇన్చార్జ్ ల తో పనిలేకుండా ఒకే స్థిరమైన కార్యదర్శిని నియమించి పంచాయతీ పరిపాలనను గాడిలో పెట్టాలని, కార్యాలయంలో పారదర్శకత పెంచేలా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.